ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 09, జూన్ 2023

## సబ్ ఎడిటర్లు కావలెను

ఇయ్యాల్టి న్యూస్..

ఈ పేపర్ డెయిలీ 8 PMలో పనిచేసేందుకు సబ్ ఎడిటర్లు కావలెను. మీడియా సంస్థల్లో, న్యూస్ వెబ్‌సైట్లలో సబ్ ఎడిటర్లుగా పనిచేసిన అనుభవం ఉండాలి. లోకల్, నేషనల్, ఇంటర్ నేషనల్ అంశాలపై పట్టు కలిగి ఉండాలి. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు ఈ మెయిల్ ramannews9@gmail.comలో గానీ సెల్ నెంబర్ 99491 52838లో గానీ, పూర్తి వివరాలతో కూడిన బయోడేటాలను పంపించగలరు...

ఇట్లు..

మీ ట్రిబుల్ ఆర్ మీడియా





'కేటీఆర్ సవాల్‌ను స్వీకరిస్తున్నా..

ఆ రోజే కాంగ్రెస్ మేనిఫెస్టో'..

2



కుటుంబ పాలనకు చరమగీతం పాడతాం.. బండి సంజయ్

2



ప్రతి ఒక్కరికీ చేప మందు అందిస్తాం: మంత్రి తలసాని

2

- నాడు సంక్షోభం..నేడు సంక్షేమం
- రాష్ట్రానికి కేసీఆర్ బాద్ షా అయితే ..అంబర్ పేటకు కాలేరు బాద్ షా
- సీఎం కేసీఆర్ పాలన స్వర్ణయుగమని హోంమంత్రి మహమూద్ అలీ వ్యాఖ్య
- సంక్షేమం, అభివృద్ధిలో అంబర్ పేట దూసుకుపోతోందన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- ఇప్పటి వరకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద రూ.76 కోట్లు
- ఆసరా పింఛను లబ్ధిదారులకు నాలుగేండ్లలో రూ.2 వందల కోట్లు
- ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వెల్లడి

# అదిరిన అంబర్ పేట

# సంక్షేమ 'సంబురం'

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 9:** తెలంగాణ దశాబ్ధి అవతరణ వేడుకల్లో భాగంగా ఇయ్యాల అంబర్ పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సంక్షేమ సంబురాలు అదిరి పోయాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో కలసి ముఖ్య అతిథిగా హోంమంత్రి మహమూద్ అలీ హజరైయ్యారు. కార్పొరేటర్లు దూసరి లావణ్యగౌడ్, విజయ్ కుమార్ గౌడ్ తో పాటు పలు శాఖల అధికారులు హాజరైన ఈ వేడుకల్లో హోంమంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత 9 ఏండ్ల పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. నాడు సంక్షోభంలో ఉన్న తెలంగాణ నేడు అన్ని రంగాల్లో సంక్షేమం దిశగా పరుగులు పెడుతుందని తెలిపారు.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్ల తన పాలనలో నియోజకవర్గంలో గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేశామని తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 7వేల631 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తన చేతుల మీదుగా రూ.76 కోట్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో దాదాపు 20వేల మందికి ప్రతి నెలా పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ప్రతి నెలా రూ.4 కోట్ల చొప్పున గత నాలుగేండ్లలో దాదాపు రూ. 200 కోట్లు అందజేశామని తెలిపారు. వచ్చేనెల నుంచి గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు కట్టుకునేందుకు మూడు లక్షల అందజేస్తామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాలని సూచించారు.

నియోజకవర్గంలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట తాశీల్దార్ సీహెచ్ లలిత, డీఎంసి వేణుగోపాల్, పలు విభాగాల అధికారులు సంధ్యారాణి. జ్యోతిబాయి తదితరులు పాల్గొన్నారు



అభివాదం తెలుపుతున్న హోంమంత్రి, ఎమ్మెల్యే కాలేరు



సంక్షేమ సంబురాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్



హోంమంత్రిని సన్మానిస్తున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ



సంక్షేమ ఫలాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



హోంమంత్రిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్



హాజరైన జనం



(ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 9)

యూపీలో ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కేశవ్ ప్రసాద్ మౌర్యను మర్యాదపూర్వకంగా కలిసిన అంబర్ పేట బీజేపీనేత ఏడెల్లి అజయ్‌కుమార్



(ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 9)

గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ లో శిథిలావస్థకు చేరిన కరెంట్ స్తంభాలను మార్చాలని విద్యుత్ ఏడీ శీనయ్యకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు

## బీసీ కులాల్లో చిచ్చు పెట్టడానికి సీఎం కేసీఆర్ మరో యత్నం: ఆర్ కృష్ణయ్య

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 9:** మీలో మీరే తన్నుకు చావండని బీసీ కులాల్లో చిచ్చు పెట్టడానికి సీఎం కేసీఆర్ మరో యత్నం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అవేదన వ్యక్తం చేశారు. ఇయ్యాల విద్యానగర్ లోని బీసీ భవన్ లో బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హారైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ బీసీలకు ఏదో చేస్తున్నట్లు రూ. లక్ష రూపాయల పథకాన్ని ప్రకటించారని అన్నారు, బీసీలలో 130 కులాలు ఉంటే కేవలం 6 బీసీ కులాలకు మాత్రమే రూ.100 కోట్లు కేటాయించి బీసీల కులాల మధ్యనే చిచ్చు రేపడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు.. సీఎం కేసీఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా బీసీలను అడుగడుగునా మోసం చేస్తున్నారని విమర్శించారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్క బీసీ కూడా రుణాలు మంజూరు చేయలేదని, 2016 -17 సంవత్సరంలో 3లక్షల అరవై ఐదు వేల దరఖాస్తులు స్వీకరించి ఒక్కరికైనా రుణాన్ని మంజూరు చేశారా అని ఆయన ప్రశ్రించారు.



గత ఎన్నికల సమయంలో కూడా రుణాలు ఇస్తామని దరఖాస్తుల స్వీకరించి వాటిని మూలకు పడేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేశ్, వేముల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు తలుచుకుంటే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారు

### శాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:** క్రీడల్లో రాణించిన వారు ఏ రంగంపైన దృష్టి సారిస్తే, ఆ రంగంలో అద్భుతమైన విజయాలు సాధించవచ్చు అని స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. సైక్లింగ్ క్రీడాకారుడు అన్నాడి మధుసూదన్ రెడ్డి ఇటీవల యూపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో ఆల్ ఇండియా 51 ర్యాంక్ సాధించడం, సెంట్రల్ ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ విభాగంలో అసిస్టెంట్ కమాండెంట్ ఉద్యోగాన్ని సాధించిన సందర్భంగా ఇయ్యాల ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని సైక్లింగ్ వేలోడ్రమ్ స్టేడియంలో ఆయనను ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ, మానసిక శారీరక దృఢత్వం కలిగి ఉండే క్రీడాకారులు ఏ రంగంలోనైనా అద్భుతమైన విజయం సాధించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని దానికి నిదర్శనమే మధుసూదన్ రెడ్డి సాధించిన ఆల్ ఇండియా ర్యాంక్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ సుధాకర్ రావు, స్టేడియం సిబ్బంది, కోచ్‌లు, సైక్లింగ్ క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం: మంత్రి హరీశ్‌రావు



**ఇయ్యాల్టి న్యూస్, సిద్ధిపేట, జూన్ 9:** సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం అని మంత్రి హరీశ్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అత్తా కోడళ్ల పంచాయితీలు బందయ్యాయని చెప్పారు. వృద్ధులు, వికలాంగులకు ఆత్మగౌరవం పెంచారని తెలిపారు. గాంధీ భవన్‌లో కూర్చుంటే కాంగ్రెస్ ) వాళ్లకు అర్థంకాదని, ఊర్లోకి వచ్చి అవ్వ, తాతలను అడిగితే తెలుస్తుందన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సిద్దిపేటలో నిర్వహించిన సంక్షేమ ఉత్సవాలకు మంత్రి హరీశ్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణలో తప్పా బీడీ కార్మికులకు ఏ రాష్ట్రంలోనైనా పెన్షన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ సంపద పెంచి పేదలకు పంచారని చెప్పారు. పెద్ద కొడుకులా వృద్ధులకు పెన్షన్లు అందిస్తున్నారని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింట్లో వెలుగులు నిండాయన్నారు.





## 'కేటీఆర్ సవాల్‌ను స్వీకరిస్తున్నా.. ఆ రోజే కాంగ్రెస్ మేనిఫెస్టో'..

### కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:** రాష్ట్రంలో కేసీఆర్‌పై చేసే పోరాటంలో గెలవాలంటే యువత ముందుండాలి. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమించాలి. డిసెంబర్ 9 న సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలి' అంటూ హైదరాబాద్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో ను తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17 న విడుదల చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇయ్యాల హైదరాబాద్ సోమాజిగూడలోని కత్రియా హెూటల్లో జరిగిన యూత్ కాంగ్రెస్ జాతీయ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. 'కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం అధికారికంగా నిర్వహిస్తుంది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నా. అత్యంత కీలకమైన ఐదు అంశాలతో ప్రజలవద్దకు వెళ్తాము. అగ్రనాయకులు అందుబాటులో ఉండే అవకాశాన్ని బట్టి బహిరంగ సభలు ఉంటాయి. కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది' అని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



## సమైక్య రాష్ట్రంలో అడుగడుగునా సంక్షోభం..

### స్వరాష్ట్రంలో గడపగడపకు సంక్షేమం: మంత్రి కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:**
సమైక్య రాష్ట్రంలో అడుగడుగునా సంక్షోభం ఎదుర్కొన్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. అదే స్వరాష్ట్రంలో గడపగడపకు సంక్షేమం అందుతోందని.. ప్రతి కుటుంబంలో వెలకట్టలేని సంతోషం వెల్లివిరస్తోందని అన్నారు. ఇవాళ తెలంగాణలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని.. లబ్ధిదారుడు లేని కుటుంబం లేదని చెప్పారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తెలంగాణ నలుమూలలా సంక్షేమ సంబురాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.




## వాహనదారులకు అలర్ట్..!

### రేపు ఆర్ధరాత్రి వరకు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:**
మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లో చేప ప్రసాద పంపిణీ జరుగుతోన్న సంగతి తెలిసిందే. వేలాది ఆస్తమా వ్యాధిగ్రస్తులు చేప ప్రసాదం కోసం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీనెలకొంది. దీంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిసరాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ రద్దీని బట్టి, ట్రాఫిక్ మళ్లింపు, నిలిపివేతలు చేపడుతామని అధికారులు చెప్పారు. రేపు శనివారం అర్ధరాత్రి వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలి పారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు. కాగా ఈ ఏడాది చేప ప్రసాదం పుచ్చుకోవడానికి తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో ప్రజలు తరలి వస్తున్నారు.



## ప్రతి ఒక్కరికీ చేప మందు అందిస్తాం: మంత్రి తలసాని

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:** చేప ప్రసాదం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ చేప మందు అందిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మృగశిర కార్తె రోజున చేప తినాలి అనే ఒక ఆనవాయితీ ఉందని చెప్పారు. చేప మందు పంపిణీ చేస్తున్న బత్తిని కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీని మంత్రి తలసాని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చేప ప్రసాదం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే లక్షలాది మంది ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. బత్తిన హరినాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు ఇచ్చే చేప ప్రసాదంపై ప్రజలకు ఎంతో నమ్మకం ఉందన్నారు. కరోనా కారణంగా మూడేండ్లపాటు పాటు చేప ప్రసాదం పంపిణీ చేయలేదన్నారు.

శుక్ర, శనివారాల్లో చేప మందును అందించనున్న నేపథ్యంలో ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. మత్స్యశాఖ ఆధ్వర్యంలో 1.5 లక్షల కొర్రమీను చేపలను అందుబాటులో ఉంచారు. అదనంగా మరో 75 వేల చేప పిల్లలతోపాటు.. అవసరమైతే మన్ని చేప పిల్లలను అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా, చేప మందుకోసం గురువారం నుంచే దేశం నలుమూలల నుంచి ప్రజలు నగరానికి తరలివస్తున్నారు.

## కుటుంబ పాలనకు చరమగీతం పాడతాం.. బండి సంజయ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:** తెలంగాణలో గడీల, కుటుంబ పాలనకు చరమగీతం పాడతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు.రైతులకు



బేడీలు వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులదేనని తెలిపారు.ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని బండి సంజయ్ పేర్కొన్నారు. కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి రౌడీషీట్లు ఓపెన్ చేసినా భయపడేది లేదన్నారు. బీజేపీ కార్యకర్తల పేర్లు చెబితే బీఆర్ఎస్ భయపడుతోందని తెలిపారు. ఇచ్చిన హామీలు ఒక్కటీ కేసీఆర్ నెరవేర్చలేదని తెలిపారు.



## మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌ను ప్రారంభించిన సీఎంకేసీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, మంచిర్యాల, జూన్ 9:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీవోసీ)ను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ శిలాఫలకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు. నూతన కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కేసీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని కేసీఆర్ స్వీకరించారు.

రూ.1,748 కోట్లతో చెన్నూర్, పర్ధాన్‌పల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు, రూ.510 కోట్లతో మెడికల్ కాలేజీ, రూ.500 కోట్లతో మందమర్రి దగ్గర ఏర్పాటు చేయనున్న ఆయిల్ పాం ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు, గోదావరిపై రూ.164 కోట్లతో నిర్మించే మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జికి కేసీఆర్ శంకుస్థాపన చేశారు.

కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎంపీ వెంకటేశ్ నేత, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, జోగు రామన్న, రేఖా నాయక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కు కీలక బాధ్యతలు.. సీఎం అభ్యర్థిగా ప్రాజెక్టు చేయనున్న బీజేపీ..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:** బీజేపీ హైకమాండ్ ఈటల రాజేందర్‌కు కీలక బాధ్యతలు అప్పగించింది.




బీజేపీ ఎలక్షన్ క్యాంపెయిన్ కమిటీ సారథిగా ఈటలను నియమించింది అధిష్టానం. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకత్వానికి పెద్దపీట చేయాలని భావిస్తోన్న కమలదళం..ఈ క్రమంలోనే ఈటలకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్న ఈటల... హైకమాండ్ పెద్దలతో చర్చలు జరుపుతున్నారు. ఇటీవలే తెలంగాణ ఎన్నికలపై అధిష్టానం మేథోమథనం జరిపింది.

### సోమవారం నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు..

## 9,33 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 12వ తేదీ (సోమవారం) నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటర్‌బోర్డు విడుదల చేసింది. ఇంటర్‌బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్‌టికెట్లలో ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత జూనియర్ కాలేజీ ప్రిన్సిపాళ్లకు తెలియజేసి సరిచేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాగా ఏడాది సప్లిమెంటరీ పరీక్షలకు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 2,70,583 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1,41,742 మంది హాజరుకానున్నారు. అంటే రెండింటికీ కలిపి 4,12,325 మంది హాజరవుతారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,33 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ జూన్ 8న ఓ ప్రకటనలో తెలిపారు.



## తెలంగాణ పీజీఈసెట్ ఫలితాలు విడుదల..

### ర్యాంక్ కార్డు ఇలా డౌన్‌లోడ్ చేసుకోవాలి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:**




తెలంగాణలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీజీ ఈసెట్)-2023 ఫలితాలు విడుదలయ్యాయి. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి ఫలితాలను ప్రకటించారు. హాల్ టికెట్ నంబర్, మొబైల్ నంబర్‌తోపాటు ఇతర అవసరమైన వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ నుంచి ర్యాంక్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొత్తం 14,882 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మే 29 నుంచి జూన్ 1వరకు ఆన్‌లైన్ విధానంలో ప్రవేశ పరీక్ష జరిగింది. 2023-24 విద్యా సంవత్సరంలో విశ్వవిద్యాలయాలు, అఫిలియేటెడ్ ఇంజినీరింగ్/ఫార్మసీ/ఆర్కిటెక్చర్ కళాశాలల్లో ఫుల్‌టైం ఎంఈ, ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఎం.ఆర్క్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్‌ను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ నిర్వహించిన విషయం తెలిసిందే. పీజీఈసెట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, ఫార్మసీ స్పెషలైజేషన్లలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ త్వరలో విడుదల చేయనున్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్
శుక్రవారం 09, జూన్ 2023




## కోర్టు ఆదేశిస్తేనే.. బ్రిజ్‌ను అరెస్టు చేస్తారు: కేంద్ర మంత్రి

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 9:**
కోర్టు ఆదేశాల ప్రకారమే రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ అరెస్టు ఉంటుందని కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. డాక్టర్ కర్ణీ సింగ్ షూటింగ్ రేంజ్‌లో జర్నలిస్టులతో ఆయన మాట్లాడుతూ.. మహిళా రెజ్లర్లు చేసిన డిమాండ్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అయితే బ్రిజ్ భూషణ్ అరెస్టు మాత్రం కోర్టు ఆదేశాల ప్రకారమే జరుగుతుందని ఆయన అన్నారు. లైంగికంగా వేధింపులకు పాల్పడిన బ్రిజ్‌ను అరెస్టు చేయాలని రెజ్లర్ సాక్షీ మాలిక్‌తో పాటు ఇతర రెజ్లర్లు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

రెజ్లర్లతో జరిగిన భేటీలో కుదిరిన ఒప్పందం ప్రకారం కట్టుబడి ఉన్నామని, జూన్ 15వ తేదీన బ్రిజ్‌పై ఛార్జ్‌షీట్ దాఖలు అవుతుందని, ఒకవేళ ఆయన్ను అరెస్టు చేయాలని కోర్టు ఆదేశిస్తే, అప్పుడు దాన్ని ఎవరూ ఆపలేరని ఠాకూర్ తెలిపారు.



### పోర్న్ వీడియో చూసి...
# టెంప్టయ్యిండు..


## ప్రైవేట్ పార్ట్‌లో నొప్పంటూ ఆస్పత్రికెళ్లిండు... సీన్ కట్ చేస్తే..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్:** ఇంటర్నెట్‌లో మంచి కంటే చెడే ఎక్కువగా వైరల్ అవుతుంది. వెబ్ కనెక్షన్, ప్రతీ ఒక్కరి చేతుల్లో మొబైల్.. అంతే! యువత పోర్న్ కంటెంట్‌కు బానిసవుతున్నారు. పోర్న్ చూడటం వల్ల చాలా నష్టాలు జరుగుతాయి. మన ప్రవర్తనపై కూడా ఇది తీవ్రమైన ప్రభావితం చూపుతుంది. ఇదే కోవలో ఓ యువకుడు కూడా పోర్న్ వీడియోలకు బానిసై.. తన కామ కోరికలు తీర్చుకునేందుకు చేయకూడని పని చేశాడు. చివరికి ఆసుపత్రి పాలయ్యాడు. ఇంతకీ అసలేం జరిగింది ఇప్పుడు తెలుసుకుందామా..
వివరాల్లోకి వెళ్తే.. గుజరాత్‌లోని జలాల్‌పూర్ ప్రాంతంలో నివసిస్తున్న 28 ఏళ్ల యువకుడు జూన్ 2న తన ఇంటిలో పోర్న్ వీడియో చూస్తూ.. విపరీతమైన భావప్రాప్తిని పొందాలని భావించాడు. అనుకున్నదే తడువుగా తన ప్రైవేటు పార్ట్‌లో ప్లాస్టిక్ బాటిల్‌ని జొప్పించాడు. అంతే! ఆ బాటిల్ రంధ్రంలోకి యువకుడి అంగం ఇరుక్కుపోయింది. ఆ తర్వాత దాన్ని తీయాలనుకున్నా.. ఎంతకు కుదరదు. ఒక రోజు మొత్తం బాటిల్ తీసేందుకు సదరు యువకుడు ప్రయత్నిస్తాడు. చివరికి ప్రైవేటు పార్ట్‌లో విపరీతమైన నొప్పి రావడంతో.. చేసేదేమి లేక స్థానిక నవ్‌సారిలోని సివిల్ ఆస్పత్రికి వెళ్తాడు. అక్కడున్న డాక్టర్లకు తన పరిస్థితిని వివరిస్తాడు. ఆ తర్వాత ఐదుగురు డాక్టర్ల బృందం 1 గంట పాటు కష్టపడి.. శస్త్రచికిత్స ద్వారా అతడి జననాంగాల్లో ఇరుక్కున్న ప్లాస్టిక్ బాటిల్‌ను బయటికి తీశారు. అనంతరం సదరు యువకుడిని సైకాలిజిస్ట్ పరీక్షించగా.. అతడికేవి మానసిక రుగ్మతులు లేవని.. కేవలం పోర్న్ వీడియోలు చూడటం వల్లే.. ఇలా ప్రభావితమయ్యాడని చెప్పుకొచ్చారు.

# వలలో పెద్ద చేప..
# దాని నోరు తెరిచి చూస్తే... షాక్!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 9:** సరదాగా భార్యాభర్తలిద్దరూ సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. వారి వలకు ఓ పెద్ద చేప చిక్కింది. దాన్ని చూసి తెగ ఆనందపడ్డారు. తీరా నోరు తెరిచి చూడగా దెబ్బకు ఇద్దరూ విస్తుపోయారు. అసలు ఇంతకీ ఏం జరిగింది.? ఆ చేప ఏంటి.? ఇప్పుడు తెలుసుకుందామా..
వివరాల్లోకి వెళ్తే.. అమెరికాలోని వర్జీనియాలో నివాసముంటున్న 36 ఏళ్ల టాడ్ ఎల్డర్ అనే వ్యక్తి తన భార్యతో కలిసి సరదాగా సముద్రంలో వేటకు వెళ్లారు. వారి వలకు ఓ భారీ చేప చిక్కింది. అది చూడటానికి వింతగా అనిపించింది. గొర్రె తలతో పోలి ఉన్న దాని తలను చూసి ఆ ఇద్దరూ ఆశ్చర్యపోయారు. తీరా దాని నోరు తెరిచి చూడగా.. ఆ చేప నోట్లో అచ్చం మనుషులకు ఉన్నట్లు దంతాలున్నాయి. దీంతో భార్యాభర్తలిద్దరూ దెబ్బకు విస్తుపోయారు.
ఆ చేపను భార్యభర్తలు ఫిషింగ్ అసోసియేషన్‌కు తీసుకెళ్లగా.. అక్కడివారు



ఆ చేపను షీప్ హెడ్ ఫిష్ అని పిలుస్తారని చెప్పారట. దాని తల గొర్రెను పోలి ఉంటుందని.. మనుషుల మాదిరిగా దంతాలు ఉంటాయని చెప్పారు. ఆ చేప 8.6కిలోల బరువు తూగింది. అలాగే దాని వయసు 15సంవత్సరాలని.. దీంతో రికార్డు సృష్టించిందని ఫిషింగ్ అసోసియేషన్ సభ్యులు చెబుతున్నారు.

## డాక్యుమెంట్ల కేసులో ట్రంప్‌పై నేరారోపణలు..
## కోర్టుకు హాజరుకానున్న అమెరికా మాజీ అధ్యక్షుడు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 9:**
అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై నేరాభియోగం నమోదు అయ్యింది. అక్రమరీతిలో రహస్య డాక్యుమెంట్లను కలిగి ఉన్న కేసులో ఆయనపై అభియోగం మోపారు. గత ఆగస్టులో ఆ దేశానికి చెందిన న్యాయశాఖ .. మాజీ అధ్యక్షుడి ఇంట్లో సోదాలు చేసి దాదాపు 11 వేల డాక్యుమెంట్లను సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఆ సీజ్ చేసిన పత్రాల్లో దాదాపు వంద వరకు క్లాసిఫైడ్ కాగా, మరికొన్ని టాప్ సీక్రెట్ పత్రాలు ఉన్నాయి. అధ్యక్ష బాధ్యతల నుంచి వైదొలిగిన తర్వాత క్లాసిఫైడ్ డాక్యుమెంట్లను ఇంట్లో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం. ఆ డాక్యుమెంట్లలో ఎటువంటి సమాచారం ఉన్నా.. భద్రత లేని ప్రదేశాల్లో ఆ డాక్యుమెంట్లు ఉండరాదు. జాక్ స్మిత్ నేతృత్వంలోని బృందం ఈ కేసును విచారించింది. మొత్తం ఏడు అభియోగాలను ట్రంప్‌పై నమోదు చేశారు.
న్యాయాన్ని అడ్డుకోవడం, కుట్ర, అక్రమరీతిలో క్లాసిఫైడ్ సమాచారాన్ని దగ్గర పెట్టుకోవడం లాంటి నేరాభియోగాలు ట్రంప్‌పై నమోదు అయ్యాయి. మంగళవారం రోజున మియామి కోర్టులో ట్రంప్ హాజరుకావాల్సి ఉంది. అయితే ఆ కేసులో ట్రంప్ హాజరుకానున్నట్లు ఆయన తరపున న్యాయవాది వెల్లడించారు.
తనపై నేరాభియోగం మోపినట్లు ట్రంప్ తనకు చెందిన ట్రుత్ సోషల్ అనే సోషల్ మీడియాలో ప్రకటించారు. నాలుగు నిమిషాల వీడియోను ట్రంప్ పోస్టు చేశారు. తనను తాను డిఫెండ్ చేసుకున్నారు. అమాయకుడిని అని ఆయన ఆ వీడియో చెప్పుకున్నారు. న్యూజెర్సీలో ఆ వీడియోను రికార్డు చేశారు.




శంశాబాద్‌లో ఘటన

## లవర్‌ను చంపి..
# మ్యాన్‌హోల్‌లో పడేసిన ప్రియుడు..


**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 9:**
హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ఓ మర్డర్ కేసు సంచలనంగా మారింది. ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న పూజారి ఆమెను దారుణంగా



హత్య చేశాడు. ఆ తర్వాత ఆమెను మ్యాన్‌హోల్‌లో పడేశాడు. వివరాల్లోకి వెళ్తే.. సరూర్‌నగర్‌కు చెందిన పూజారి వెంకట సాయికృష్ణ(36).. అదే ప్రాంతంలో ఉంటున్న అప్సర (30) అనే యువతి ఇద్దరూ కొంతకాలంగా ప్రేమలో ఉన్నారు. ఆమెతో వివాహేతర సంబంధం కూడా పెట్టుకున్నాడు. అయితే సాయికృష్ణకు అప్పటికే వివాహమై ఇద్దరూ పిల్లలు కూడా ఉన్నారు. ఈ క్రమంలో తనను పెళ్లి చేసుకోవాలని సదరు యువతి ఒత్తిడి తీసుకొచ్చింది. దీంతో ఆమెను అడ్డుతప్పించుకోవాలని సాయికృష్ణ ప్లాన్ చేసుకున్నాడు. ఈ నెల 3న అప్సరను సరూర్‌నగర్ నుంచి కారులో ఎక్కించుకుని శంషాబాద్‌కు తీసుకొచ్చాడు. నార్కుడ వద్దకు వచ్చిన తర్వాత అప్సరకు ట్యాబ్లెట్ ఇచ్చి మత్తులోకి దించాడు. ఆ తర్వాత ఆమె తలపై బండరాయితో కొట్టి చంపేశాడు. అనంతరం మృతదేహాన్ని కవర్‌లో పెట్టి సరూర్ నగర్ తీసుకొచ్చాడు. అక్కడే ఒక మ్యాన్‌హోల్‌లో పడేశాడు. దాన్ని కాంక్రీట్‌తో పూడ్చేశాడు. ఆ తర్వాత ఏ తెలియనట్లుగా ఈ నెల 5న శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మిస్సింగ్ కంప్లయింట్ ఇచ్చాడు. అప్సర స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్తానని చెప్పడంతో ఆమెను శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద డ్రాప్ చేశానని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో సాయికృష్ణపై అనుమానం వచ్చి విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

## లవ్ చేసుకుండ్రు.. పెండ్లి ఫిక్స్ అయింది..
# అయినా పెళ్లికూతురు...?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 9:**
వాళ్లిద్దరూ అయిదు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. తల్లిదండ్రులను ఒప్పించారు. మరికొన్ని రోజులలో పెళ్లి జరుగుతుంది అనగా.. ఇంతలో ఆ అబ్బాయి మరో పెళ్లి చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన యువతి.. ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు వాసి పద్మావతి .. నందికొట్కూరు పాతకోటకు చెందిన వినోద్ కుమార్ గత



అయిదు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. తల్లిదండ్రులను ఒప్పించి.. పెళ్లి చేసుకోవాలనుకున్నారు. ఇరు కుటుంబాలను పెళ్లికి ఒప్పించారు. యువతి తల్లిదండ్రులను కూడా ఆ యువకుడు ఒప్పించాడు. తనను ప్రాణంగా ప్రేమించిన అబ్బాయే తన జీవితంలోకి వస్తున్నాడని ఆ యువతి ఎంతో సంతోషపడింది. తనతోనే జీవితాన్ని ఊహించుకుంది. ఈ సంతోష సమయంలో.. మార్చి 9న ఇద్దరికీ నిశ్చితార్థం జరిగింది. జూన్ 10న పెద్దలు పెళ్లి మూహూర్తం ఫిక్స్ చేశారు. ఇంతలో ఊహించని మలుపు తీసుకుంది. ఒక్క ఫోన్ కాల్..? ఆ అమ్మాయి కలలను తలకిందులు చేసింది. పోలీసులు ఫోన్ చేసి.. వినోద్ అనే యువకుడికి పెళ్లి అయిపోయిందని.. ఏమైనా సందేహాలు ఉంటే స్టేషన్‌కు రావాలని చెప్పారు.

## గోల్డ్ లవర్స్‌కు గుడ్ న్యూస్..
# హైదరాబాద్‌లో షాపింగ్ ఫెస్టివల్...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 9:**
ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ అక్టోబర్12 నుంచి 17 వరకు నిర్వహించనున్న ఇండియా జ్యువెలరీ షాపింగ్ ఫెస్టివల్‌కు హైదరాబాద్ వేదిక కానుంది. ఐడీటీ జెమ్మోలాజికల్ లేబొరేటరీస్ వరల్డ్‌వైడ్ టైటిల్ స్పాన్సర్, డివైన్ సోలిటరీస్‌మరో స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. జాయింట్ కన్వీనర్ మనోజ్ జా మాట్లాడుతూ... అక్టోబర్‌లో ఈ ఈవెంట్‌ను నిర్వహిం చనున్న తేదీల వివరాలు వెల్లడించారు. ఐజేఎస్‌ఎఫ్ భారత్‌ని ఆభరణాల షాపింగ్‌కు గమ్యస్థానంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.



ఐదు వారాల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ది బెస్ట్ జ్యువెలర్స్‌ని ప్రదర్శించడం, వేలం వేయడం, అమ్మకాలను పెంచి బంగారం ఇండస్ట్రీకి మద్దతు ఇవ్వడం తద్వారా ఇండియా వారసత్వం, సంస్కృతిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులను భాగస్వామ్యం చేయడానికి ఆఫర్లు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. రూ.25 వేల గోల్డ్ కొనుగోలుపై ఒక కూపన్ ఇవ్వనున్నట్లు వివరించారు. డిజిటల్ ఇండియాను ప్రోత్సహించేందుకు మొత్తం ప్రోగ్రాం డిజిటల్ లో పూర్తి పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు.



### ఓ ఫాల్తూ సింగర్ పాడు పని..
## బాలికను లోబరుచుకుని ఆపై..!

**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 9:**
సోషల్ మీడియా వేదికలపై పాపులారిటీతో కొందరు పెడదారిన పడుతున్నారు. ఆన్‌లైన్ అడ్డాగా బాలికలు, యువతులను స్నేహం పేరిట వంచిస్తున్నారు. పరిచయం మాటున లోబరుచుకుని ఆపై బ్లాక్‌మెయిలింగ్‌తో వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడి ఆమె అభ్యంతరకర ఫొటోలు తీసిన భోజ్‌పురి గాయకుడు అభిషేక్ (బాబుల్ బిహారి)ను పోలీసులు అరెస్ట్ చేశారు. బిహార్‌కు చెందిన అభిషేక్ (21) యూట్యూబ్ ఛానెల్ నడుపుతూ 27,000 మందికి పైగా సబ్‌స్క్రైబర్లతో సోషల్ మీడియాలో పెద్దసంఖ్యలో ఫాలోయర్లను కలిగిఉన్నాడు. పోలీసులు వివరాల ప్రకారం రెండేండ్ల కిందట నిందితుడు రాజీవ్‌నగర్ ప్రాంతంలో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. స్నేహం పేరుతో 13 ఏండ్ల బాలికను అభిషేక్ హొటల్ రూంకు తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆపై ఆమె అభ్యంతరకర ఫొటోలను తీశాడు. ఘటన జరిగినప్పటి నుంచి గాయకుడికి బాలిక దూరంగా ఉంది. కొద్దిరోజుల కిందట నిండితుడు బాలిక ఫొటోలను ఇన్‌స్టాగ్రాంలో పోస్ట్ చేయగా వాటిని చూసిన బాధితురాలి కుటుంబ సభ్యులు బాలికను నిలదీయడంతో జరిగిన విషయం తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు గాయకుడు అభిషేక్‌ను అరెస్ట్ చేశారు.


### విజృంభిస్తోన్న మధుమేహం..
## 10 కోట్లు దాటిన రోగుల సంఖ్య..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 9:** దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య రోజురోజుకూ ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం దేశంలో 101 మిలియన్లు అంటే 10 కోట్లకు పైగా మంది షుగర్ పేషంట్లు ఉన్నట్టు ఐసీఎంఆర్ తాజా అధ్యయనంలో వెల్లడించింది. 2019లో ఈ సంఖ్య 70 మిలియన్లు ఉండగా.. నాలుగేళ్లలో 100 మిలియన్లు దాటడం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ఈ అధ్యయన ఫలితాలను లాన్సెట్ మెడికల్ జర్నల్ ప్రచురించింది. కొన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఈ బాధితుల సంఖ్య స్థిరంగా ఉన్నప్పటికీ అనేక రాష్ట్రాల్లో భారీ రేటుతో పెరుగుతుండటం తక్షణమే ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తున్నాయి. 'గోవా, కేరళ, తమిళనాడు, చండీగఢ్‌లలో మధుమేహ కేసులతో పోలిస్తే ప్రీ-డయాబెటిస్ కేసులు తక్కువగా ఉన్నాయి. పుదుచ్చేరి, ఢిల్లీలలో ఒకే రకమైన పెరుగుదలను కలిగి ఉన్నాయి. మధుమేహం తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ప్రీ-డయాబెటిస్ బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని మద్రాస్ డయాబెటిస్ రిసెర్చ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ రంజిత్ మోహన్ అంజన అన్నారు.



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## ఫైనల్ ట్రైలర్ ఎఫెక్ట్ ... దిమ్మతిరిగే రెస్పాన్స్...



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** తిరుపతి ప్రీ రిలీజ్ ఎఫెక్ట్‌తో ఆదిపురుష్ క్రేజ్ త్రూ అవుట్ ఇండియా మరింతగా పెరిగిపోయింది. ఎట్ ప్రజెంట్ ఈ సినిమా వైపే అందరి చూపు ఉంది. దానికి తోడు రీసెంట్‌గా రిలీజ్ అయిన ఆదిపురుష్ మరో ట్రైలర్ రికార్డులు క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్లో మిలియన్ల కొద్ది వ్యూస్ వచ్చేలా చేసుకుంటూనే.. సినిమాపై ఎక్కడలేని అంచనాలను పెంచేస్తోంది. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఓం రౌత్ డైరెక్షన్లో.. మోస్ట్ అడ్వాన్స్డ్ టెక్నాలిజీ అయిన మోషన్ క్యాప్చర్ టెక్నాలిజీతో..దాదాపు 500 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఫిల్మ్ ఆదిపురుష్. జూన్ 16న వరల్డ్ వైడ్ రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఇప్పుడు మరో సారి యూట్యూబ్లో ట్రెండ్ అవుతోంది. తిరుపతి ప్రీరిలీజ్ వేదికగా రిలీజ్ అయిన ఈ మూవీ సెకండ్ ట్రైలర్‌కు.. దిమ్మతిరిగే రెస్పాన్స్ రావడంతో.. జెస్ట్ 24 గంట్లలోనే ఓ రేర్ ఫీట్ అచీవ్ చేసింది.





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం, తన గ్లామర్ తో ఆన్ లైన్ మాధ్యమాలను షేక్ చేయడం యాంకర్ అనసూయకు కొత్తేమీ కాదు. ఈ నేపథ్యంలోనే తాజాగా తన బర్త్ డే లుక్స్ పోస్ట్ చేసి రచ్చ చేసింది ఈ జబర్దస్త్ బ్యూటీ. ఇంకో సంవత్సరం బోల్డర్ అంటూ ట్యాగ్ లైన్ రాసి మరీ ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో షేర్ చేసింది అనసూయ. దీంతో ఈ పిక్స్ వైరల్ అవుతున్నాయి.

## క్రేజీ ఎక్స్‌ప్రెషన్స్..

### యూత్ పోరలకు కునుకు లేకుండా చేస్తోన్న అనసూయ...

## చూసి ముర్వాలె.....



### హాట్ హాట్ డ్రెస్సులతో శ్రీముఖి.. అల్లాడిపోతున్న పోరగాళ్లు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** శ్రీముఖి.. ఈ అమ్మడు స్క్రీన్ మీద కనిపిస్తే చాలు ఎక్కడాలేని ఎనర్జీ వచ్చేస్తుంది. అందచందాలతో చురుకైన మాటలతో యాంకరింగ్ చేస్తూ తెలుగు వారిని గత కొన్నేళ్లుగా అలరిస్తూ వస్తోంది యాంకర్ శ్రీముఖి. తాజాగా సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోస్ వైరల్ అవుతున్నాయి.



## డబ్బులకోసం ఆ పని కూడా చేశా....

### చేయాల్సి వచ్చింది.. ప్రగతి కామెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** సినిమా ఇండస్ట్రీలోకి రాకముందు చాలామంది నటీ నటులు ఎన్నో కష్టాలు అనుభవించారు. సమయం వచ్చినప్పుడు పలు సందర్భాల్లో వారు పైన కష్టాలను.. ఎదుర్కొన్న గడ్డు కాలం గురించి చెప్పుకొచ్చారు. తినడానికి తిండి లేక.. ఫిలిం నగర్, కృష్ణ నగర్ రోడ్ల పై తిరిగిన రోజులను గుర్తు చేసుకున్నారు. తాజాగా నటి ప్రగతి కూడా తన కష్టాల గురించి తెలిపారు. హీరోలకు అమ్మగా, అత్తగా, వదినగా, పిన్నిగా పలు రకాల క్యారెక్టర్స్‌లో అలరించారు ప్రగతి. తనదైన సహజ నటనతో సినిమాల్లో రాణిస్తున్నారు. అంతే కాదు కామెడీతోనూ ఆమె నవ్వులు పూయిస్తున్నారు. ఈ మధ్య వచ్చిన ఎఫ్ 2, ఎఫ్ 3 సినిమాల్లో నటించి నవ్వులు పూయించారు ప్రగతి.

ప్రగతి సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్‌గా ఉంటారన్న విషయం తెలిసిందే.. నాలుగు పదుల వయసులోనూ అందంగా కనబడటమే కాకుండా ఫిట్నెస్‌కు ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఆమె పోస్ట్ చేసే వర్కౌట్ వీడియోస్ తెగ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రగతి మాట్లాడుతూ.. తన వ్యక్తిగత జీవితం గురించి తెలిపారు.

ఏ జాబ్ లేకుండా ఉన్న సమయంలో ఊరికే ఇంట్లో తిని కూర్చుంటున్నావ్ అని తన తల్లి అనే మాటలు నచ్చేవి కాదు అని అన్నారు. దాంతో ఆ మాటలు పడలేక పిజ్జా షాపులో పని చేశానని తెలిపింది. ఆతర్వాత డబ్బు కోసం ఎస్టీడీ బూత్‌లో కూడా పని చేశానని అన్నారు ప్రగతి. ఆ సమయంలో చాలా బొద్దుగా ఉండేదాన్ని దాంతో నాకు ఓ యాడ్‌లో నటించే అవకాశం వచ్చిందని తెలిపింది.



## ఆ సినిమా ఆఫర్‌ను రిజక్ట్ చేసిన శ్రీలీల...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** హీరోయిన్ గా ఎదగాలంటే అందం అభినయంతో పాటు ఆవగింజంత అదృష్టం కూడా ఉండాలంటుంటారు. ఇప్పుడు ఆ అదృష్టంతోనే హీరోయిన్ గా రాణిస్తోన్న ముద్దుగుమ్మ శ్రీలీల. ఈ చిన్నది శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా నటించిన పెళ్ళిసందడి సినిమాతో హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ వరుస సినిమాలతో దూసుకుపోతోంది. పెళ్లి సందడి సినిమాతర్వాత ధమాకా సినిమాతో రవితేజకు జోడీగా నటించి మరో హిట్ హను తన ఖాతాలో వేసుకుంది. ఆ వరుసగా రెండు సూపర్ హిట్స్ అనుకోవడంతో ఈ అమ్మడికి క్రేజీ ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రస్తుతం శ్రీలీల చేతిలో అరడజను కు పైగా సినిమాలు ఉన్నాయి.

యంగ్ హీరోల సినిమాలే కాదు స్టార్ హీరోల సినిమాల్లోనూ ఛాన్స్ లు అందుకుంది ఈ భామ. వీటిలో ముఖ్యంగా చెప్పాల్సింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమా గురించి. త్రివిక్రమ్ శ్రీనివాస్ మహేష్ బాబు కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే బాలకృష్ణ అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న భగవంత్ కేసరి అనే సినిమాలో నటిస్తోంది.



### అందాలు ఆరబోస్తూ

## రచ్చ రచ్చే..

### అమలాపాల్ ఫోటోలు వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** సౌత్ ఇండస్ట్రీలో ఉన్న అగ్రకథానాయికలలో అమలాపాల్ ఒకరు. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం భాషలలో అనేక సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. దాదాపు దశాబ్దకాలంగా స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుని ప్రేక్షకులకు దగ్గరయ్యింది. అయితే కొంత కాలంగా తెలుగు సినీ పరిశ్రమకు దూరంగా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. 2011.. 15 మధ్య ఆమె తెలుగులో నాలుగు చిత్రాల్లో నటించింది. బెజవాడ సినిమాతోనే తెలుగు వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ.. ఆ తర్వాత నాయక్, ఇద్దరమ్మాయిలతో, జెండాపై కపిరాజు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత తెలుగులో అమలాపాల్ నటించలేదు. ప్రస్తుతం ఈ అమ్మడు తమిళ్ లో సినిమాలు చేస్తోంది. అలాగే పలు వెబ్ సిరీస్ లలోనూ నటించింది ఈ చిన్నది. ఇదిలా ఉంటే అమలా పాల్ ఆమె అనే సినిమాలో న్యూడ్ గా నటించి అప్పట్లో షాక్ ఇచ్చింది.

అంతే కాదు బోల్డ్ పాత్రల్లో ఇంటెన్స్ సీన్స్ లో నటించడానికి ఎప్పుడూ మొహమాట పడనని తెలిపి షాక్ ఇచ్చింది. ఈ ఆమధ్య కాలంలో అమల పాల్ సినిమా లు తగ్గించింది. కారణం తెలియదు కానీ ఆమె నుంచి పెద్ద సినిమాలు రావడం లేదు. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది.

### రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన

## సామ్.... పిక్స్ వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** వరుస చిత్రాలతో బిజీగా ఉన్న టాలీవుడ్ అగ్రకథానాయిక సమంత తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను కలిశారు. సామ్.. ప్రస్తుతం బాలీవుడ్‌లో 'సిటాడెల్' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. అమెరికన్ యాక్షన్ టీవీ సిరీస్‌కు హిందీ రీమేక్‌గా ఈ వెబ్ సిరీస్‌ను రాజ్



అండ్ డీకే తెరకెక్కిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ సమంతకు జోడీగా నటిస్తున్నారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ ప్రస్తుతం సెర్బియాలో జరుగుతోంది. దీంతో సమంత సహా చిత్రబృందం అంతా అక్కడే ఉంటున్నారు.

ఇక రాష్ట్రపతి కూడా రెండు రోజుల పర్యటన నిమిత్తం సెర్బియా వెళ్లారు. ఈ నేపథ్యంలోనే సామ్ తన సిటాడెల్ బృందంతో కలిసి రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ వరుణ్ ధావన్ ట్వీట్ చేశారు. సెర్బియాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కలిసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రపతిని కలవడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

## చీర కట్టులో మెరిసిన కృతిసనన్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** తెలుగమ్మాయి అయినప్పటికీ తమిళ ఇండస్ట్రీలో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి పేరుతెచ్చుకుంది ఐశ్వర్య రాజేష్. తరువాత తెలుగులోనూ హీరోయిన్ గా నటించింది ఈ బ్యూటీ. కౌశల్య కృష్ణమూర్తి అనే సినిమాతో తెలుగులోకి అడుగు పెట్టింది ఈ భామ. ఆ తరువాత వరల్డ్ ఫేమస్, టక్ జగదీష్ సినిమాలతో అలరించింది ఈ భామ.

### అదిరిన ఐశ్వర్య రాజేశ్ లేటెస్ట్ ఫోటోస్..

## క్యూట్ ఎక్స్‌ప్రెషన్లకు ఫిదా

### భగవంత్ కేసరీ టీజర్‌కు టైమ్ ఫిక్స్..

## రిలీజ్ ఎప్పుడంటే?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 9:** నిన్న విడుదలైన భగవంత్ కేసరి ఫస్ట్ లుక్ పోస్టర్ కు తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. బాలయ్య సరికొత్త లుక్ లో కనిపించడంతో నందమూరి అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. దసరాను టార్గెట్ చేసుకుని పక్కా ప్లాన్ తో చిత్రబృందం షూటింగ్ జరుపుతుంది. ఇక శనివారం బాలయ్య బర్త్ డే సందర్భంగా ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేస్తున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా టీజర్ టైమ్‌కు సంబంధించిన అప్డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.



ఈ సినిమా టీజర్ లాంఛ్ ను శనివారం ఉదయం 10:19 గంటలకు 108 థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 80 సెకండ్ల నిడివితో విడుదల కాబోతున్న ఈ టీజర్ మాస్ ఫీస్ట్ లా ఉంటుందని చిత్రబృందం చెప్పుకొచ్చింది. ఈ మేరకు అనీల్ రావిపూడి, థమన్ కలిసి టీజర్ కు అన్ని సిద్ధమైనట్లు పోస్టర్ ను విడుదల చేశారు. ఫాదర్ డాటర్ సెంటిమెంట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాలో శ్రీలీల బాలయ్యకు కూతురుగా కనిపించనుంది. బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తుంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను షైన్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838